# డిజెలు,డ్రోన్ల వినియోగం పై నిషేదం

6

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

ఈ నెల 30 వరకు నిషేదాజ్ఞలు కొనసాగింపు

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

ఆదివారం 06-4-2025 పేజీలు : 6

# రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం






## నేడు ఇల్లందకుంటలో రాములోరి కళ్యాణం

ఇల్లందకుంట,ఏప్రిల్05 (ప్రజాజ్యోతి): ఇల్లందకుంట లో శ్రీరామనవమి వేడుకలకు రామాలయాన్ని ముస్తాబు చేశారు. సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆల య అధికారులు, అర్చకులు, అలయకమిటి పాలకమండలి సభ్యులు కల్యాణ వేదిక సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం 11 గంటలకు కల్యాణ మూర్తులను వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ మండపానికి తీసుకురానున్నారు. 11:30 గంటల నుంచి కల్యాణతంతు ప్రారంభిస్తారు. తెలంగాణ ప్రభుత్వం తరపున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించనున్నా రు. కల్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పా ట్లు చేశారు. కల్యాణ మహోత్సవం జరిగిన మర్నాడు రామయ్యకు మహాపట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. దీనిలో భాగంగా సోమవారం మహాపట్టాభిషేకం జరుగనున్నది. సీతారామ కల్యాణ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీస్‌శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. కలెక్టర్ పమేల సత్పాతి ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీనివాస్ జి పోలీసు సిబ్బందితో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు... శుక్రవారం రాత్రి ఆలయ కమిటీ పాలకమండలి సభ్యులను ప్రకటించడంతో ఆలయంలో ఏర్పాటలో మరింత అలంకరణ శోభ కనిపిస్తుంది...

మిగతా 7లో...







# మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

మిగతా 2లో...




# రోడ్డు వెడల్పులో అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదు

స్థానిక సంస్థల అదనప కలెక్టర్

రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ

పెద్దపల్లిజిల్లాప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఏప్రిల్- 05:- రామగుండం (గోదావరిఖని) రోడ్డువెడల్పు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం తొలగింపుఉండదని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



2

# మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలి**

**బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ - 05:** మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు, తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు. చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ వేసారని, 1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటు లో కీలకపాత్ర పోషించారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని, అనేక ఒడిదుడుకులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. మహనీయుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా అమలు చేస్తుంద ని, పరిపాలనలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరిస్తూ అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేయడానికి ఇలాంటి వేదికల ద్వారా అందించే ఫీడ్ బ్యాక్ దోహద పడుతుందని కలెక్టర్ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాలు నుండి మనమంతా స్ఫూర్తి పొంది మంచి సమాజం రూపొందించే దిశలో ప్రయాణం సాగించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించా రని , అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, టి.ఎన్.జి. ఓ. అధ్యక్షులు బోంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు వెడల్పు లో అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదు

**స్థానిక సంస్థల అదనప కలెక్టర్ %డ% రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ**



**పెద్దపల్లిజిల్లాప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఏప్రిల్- 05:-** రామగుండం (గోదావరిఖని) రోడ్డువెడల్పు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం తొలగింపుఉండదని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ %డ%రామగుండం ఇంచార్జిమున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గోదావరిఖని బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు వెడల్పులో అంబేద్కర్ విగ్రహంతొలగిస్తారని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని, ˇజలు ఎవరు ఇటువంటి అపోహలను నమ్మ వద్దని, రోడ్డు వెడల్పులో విగ్రహాల తొలగింపు ఎట్టి పరిస్థితుల్లో ఉండదని, ప్రజలు అనవసర ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌జయంతి



**కోనరావుపేట.ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):** బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీ రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ.....మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు మరియు గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా పనిచేశారు. బయోగ్రఫీ పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా కరువు కోరల్లో చిక్కిన భారతావని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కయ్యానికి కాలుదువ్విన బ్రిటిష్ శత్రువులను మట్టి కరిపించి భారతదేశానికి విజయాన్ని సాధించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి, యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీ మిర్యాల్ కార్ బాలాజీ జిల్లా కౌన్సిల్ నెంబర్ గోట్టే రామచంద్రం గోపాటి సురేందర్, మండల ప్రధాన కార్యదర్శి బైరాగోని సురేష్ గౌడ్,కిషన్ మోర్చ్ జిల్లా కార్యదర్శి జింక వెంకటి బీజేపీ కార్యవర్గ సభ్యులు పాక మహేష్, బూత్ అధ్యక్షులు బోయిని నరసయ్య, మాజీ సర్పంచులుబిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ సందేవేని రాజు సిరిసిల్ల వంశీ మోత్కు మోహన్, నేరెళ్ల లింబయ్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ ఎంపీఓగా మహమ్మద్ ఆరిఫ్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 5**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ మహమ్మద్ హరిప్ బాధ్యతలు చేపట్టారు ఈయన ఎలిగేడు మండల పరిషత్ లో ఎం పి ఓ గా పనిచే సి బదిలీపై వచ్చారు ఇటీవల ఎంపీఓగా పనిచేసిన కిరణ్ ఎలిగేడు కు బదిలీ అయినట్లు వివరించారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**రాయికల్ రూరల్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)**
రాయికల్ మండలం, సింగరావుపేట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ జయంతి వేడుకల కార్యక్రమంలో ఆకుల రమేష్ , కార్యదర్శి శంకర్,జమున, లావణ్య, అరుణ,లత ఆశ వర్కర్లు ,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులను హరిస్తున్న భాజపాకు చరమగీతం పాడాలి

**భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..**

**3గ్రామాల్లో జైభీం,జైబాపు,జైసంవిధాన్ పాదయాత్ర...**

**చిగురుమామిడి ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):**ప్రజల హక్కులను హరిస్తున్న భాజాపాకు ప్రజలు చరమగీతం పాడాలని,భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకుల పల్లె,ఇందుర్తి, ఓగులాపూర్ గ్రామాల్లో శనివారం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని పాదయాత్రతో పెద్ద ఎత్తున నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్రలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే,టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ల పిలుపుమేరకు జైభీం, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు చెప్పారు.దేశం విపత్కర పరిస్థితులకు కేంద్రభాజపా ప్రభుత్వం ప్రధానంగా మారిందని ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల హక్కులను కాలరాస్తూ దేశ ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లేలా వ్యవహరిస్తున్న భాజపా పార్టీని దేశం నుండి తరికొట్టాలని వ్యాఖ్యానించారు.మతోన్మాద శక్తులను ప్రోత్సహిస్తూ మత రాజకీయాలు చేసే భాజపాకు ప్రజలు చరమగీతం పాడాలని మన దేశాన్ని మనమందరం ఒకేతటిపై నడిచి కాపాడుకుందామని పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగజీవన్ రావు 118 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీజెడ్పిటిసి గీకురు




రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,వంగర మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు కూన బాలయ్య,చింతపుల నరేందర్ పటేల్,ఎంద్రా అనిల్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నరాల రాజయ్య, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు ముక్క భాస్కర్, నాగుల సతీష్, మార్క రాజు,నాయకులు బద్దం నరసింహారెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి,పోటు మల్లారెడ్డి, బోయిని వేణు,అందెమేకల పరుశరాములు,మహమ్మద్ షాబుద్దీన్,అందె సురేష్,బోయిని వంశీకృష్ణ, మహమ్మద్ బాబు మియా, అందె సదానందం, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్, అందె బాబు, బాల్ రెడ్డి, విశ్వపతి లింగమూర్తి,కాంతాల రామ్ రెడ్డి, ఎన్నం రాజిరెడ్డి,గునుకుల కమలాకర్ రెడ్డి,గునుకుల జగ్గారెడ్డి,గునుకుల సావిత్రి, కూన రామస్వామి,కలవల రాజేశ్వర్ రెడ్డి, గట్టు ప్రశాంత్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**కార్మిక సంఘాల నాయకులు**

**గోదావరిఖని , ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :**కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పలువురుకార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.శనివారం గోదావరిఖనిప్రధానచౌరస్తాలోనిశ్రామికభవన్‌లోఅన్నికార్మికసంఘాలసంయుక్తసమావేశంనిర్వహించారు.ఈసందర్భంగాఏఐటియుసి,సిఐటియూ,టియూసిఐ,ఐఎఫ్టియూ,ఐఎఫ్టియూ నాయకులు కదారిసునిల్,ఎరవెల్లిముత్యంరావు,తోకలరమేష్,కె.విశ్వనాథ్,చిలుక శంకర్ లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారన్నారని ఆరోపించారు.కార్మికుల హక్కుల,చట్టాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ కార్మికులను బానిసలుగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.44 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లుగా తీసుకువచ్చి ఏప్రిల్ నుండి అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.అడ్డుకోవాల్సిన బాధ్యత అన్ని కార్మిక సంఘాలపై ఉందన్నారు.దేశ సంపదను విదేశీ,స్వదేశీ పెట్టుబడిదారులు,కార్పొరేట్ వ్యక్తులకు ఇవ్వడానికి మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు.మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశ వ్యాప్త



సమ్మెకు అన్ని కార్మిక,ఉద్యోగ సంఘాలు,ఫెడరేషన్లు పిలుపునిచ్చాయని తెలిపారు.దీనిలో భాగంగా ఈనెల 15న పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.అన్ని కార్మిక సంఘాల నాయకులు,కార్యకర్తలు,కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.నాయకులు కట్ట విశ్వనాథ్ అధ్యక్షతన జరిన ఈ సమావేశంలో నాయకులు వేల్పుల కుమారస్వామి,శనిగరపు చెంద్రశేకర్,కరీం,నెర్వట్లనర్సయ్య,నరహరిరావు,రాజమోగిలి,రంగన్న,అశోక్,వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఓసిపి5 ను తనిఖీ చేసిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**గోదావరిఖని , ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**
సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ అండ్ (పా) కె.వెంకటేశ్వర్లు శనివారం ఓసి5 ని తనిఖీ చేశారు.వ్యూ పాయింట్ ను సందర్శించి ఓసిపి5 స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఉత్పత్తి లక్ష్య సాధన దిశగా భవిష్యత్తు ప్రణాళికలు రూపకల్పన చేయాలన్నారు.ఇందుకోసం తగిన సలహాలు,సూచనలు చేశారు.డైరెక్టర్ వెంట ఆర్జీవన్ డి.లలిత కుమార్,ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ ప్రాజెక్ట్ మేనేజర్ డి.రమేష్ ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్ అఫీషియేటింగ్ మేనేజర్ పి.శ్రీనివాస్ సర్వేయర్ దీటి చంద్రమౌళి పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులర్పించిన బోయినపల్లి ప్రవీణ్ రావు..

**నేటి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి):**
మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతినిపురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలో జరిగిన జయంతి వేడుకల్లో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త , అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన , భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు మర్చిపోలేనివన్నారు. దేశం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన ఆలోచన , విధానాలతో చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆరవ తేదీ బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్, శక్తి కేంద్రం, గ్రామాలు మండలాలు, జిల్లాలతో పాటు ప్రతి కార్యకర్త ఇంటిపై పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు. అలాగే ఆరవ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నిర్దేశించిన అభియాన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ. తణుకు సాయి కృష్ణ. చాడ ఆనంద్. నేదునూరి అనిల్. బొడ్డు అశోక్. . అరవింద్ .తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

**కళ్యాణ మహోత్సవ వేడుకలో**

**పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి):**
శ్రీ సీతారాముల కళ్యాణానికి శ్రీ మహాశక్తి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకల కోసం శ్రీ మహాశక్తి దేవాలయ ఆవరణ ప్రాంగణాన్ని విశేష అలంకరణలతో కనువిందు చేసేలా ఏర్పాట్లు చేశారు. నగరంలోని పలు దేవాలయాలు కూడా ముసబయ్యాయి, ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ప్రారంభం కానుంది. ఈ వేడుకలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. కళ్యాణం కోసం వేలాదిగా తరలివచ్చే భక్తులకు అందించే అన్న ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. ముగ్గురు అమ్మవార్లతో మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మహాశక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో హిందూ ధర్మ ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీతో పాటు పుర ప్రముఖులు పాల్గొననున్నారు. కేబి శర్మ, శిష్య బృందంచే సంగీత విభావరి కూడా నిర్వహించనున్నారు. సమస్త భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# బీసీల సంఘటితానికి సాధన సమితి ఏర్పాటు

## -వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి):**బీసీల సాధికారత కోసం సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను సాధించేందుకు “మన ఆలోచన సాధన సమితి”( ఎం ఏ ఎస్ ఎస్) ఏర్పాటు చేయడం జరిగిందని “మన ఆలోచన సాధన సమితి” (ఎం ఏ ఎస్ ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు అన్నారు. కరీంనగర్లోని పద్మశాలి ట్రస్ట్ భవన్లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి చెందేందుకు సమాజం ఏకం కావాలన్నారు. బీసీలలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఆచారాలు, సాంప్రదాయాలు, పెంపొందించేందుకు ఏప్రిల్ 15న హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 20,000 మందితో మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున మహాసభకు హాజరు కానున్నారని వారి పేర్కొన్నారు. వెనుకబడిన తెలంగాణను చైతన్యం నింపేందుకు స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న, బొజ్జం నరసింహులు లాంటి వారు ఎందరో కృషి చేశారని అన్నారు. అన్ని జిల్లాలలో సమావేశాలను ఏర్పాటు చేసి హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున మహాసభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మెతుకు సత్యం, డాక్టర్ వెంకట్ యాదవ్, దొంత ఆనందం, వేముల రామ్మూర్తి, కృష్ణమూర్తి, రాజేష్ యాదవ్, భీమనాథుని సత్యనారాయణ, రాజేశం, ధనంజయ, స్వామి, పరుశురాములు, వంశీకృష్ణ, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితులకు అండగా నిలిచిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్..

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి):**
వీసా ఇప్పించి విదేశాలకు పంపిస్తామన్న మాయ మాటలకు మోసపోయిన గల్ఫ్ బాధితులకు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ అండగా నిలిచారు . వివరాల్లోకి వెళితే బతుకు దేరువు కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారిని ఆసరాగా చేసుకుని , నిరుపేదల దగ్గర మూడు కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి , వాళ్లందరినీమోసం చేసి, గత నాలుగైదు సంవత్సరాలుగా ముఖం చాటేసి తప్పించుకు తిరుగుతున్న విజయవాడకు చెందిన కుర్మా మోజెస్ పై అక్కడి పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దు బాల శ్రీనివాస్ కేసు పెట్టించి బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా దూబల శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ లోని మధురానగర్ రైల్వే సొసైటీకి చెందిన కుర్మా మోజేష్ విజయవాడ లో యూనివర్సల్ ట్రావెల్స్ సంస్థ నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే 2019 నుండి 2023 మధ్యలో అనేకమంది నిరుపేదలను విదేశాలకు పంపిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుండి 10 లక్షలు వసూలు చేసి , నేటికీ పంపించకుండా బాధితులకు కనిపించకుండా అప తప్పించుక తిరుగుతున్నాడని పేర్కొన్నారు. ఈ విషయంలో కరీంనగర్ చెందిన బాధితులు తనను సంప్రదించడంతో కర్మా మోజస్ ఆచూకీ కోసం వెతికి అతనిపై విజయవాడలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరలో నిందితునిపై తగిన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసు అధికారులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఇట్టి సమస్య పరిష్కారం కోసం అండగా నిలిచిన దుబ్బాల శ్రీనివాస్ కు బాధితులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.



# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో గడ్డం నర్సయ్య

**కోనరావుపేట: ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి:** చారిత్రాత్మక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని రాజ్యాంగ పరిరక్షణ మండల కోఆర్డినేటర్ గడ్డంనర్సయ్య అన్నారు. శనివారం మండలంలోని మంగళ్లపల్లి, సుద్దాల గ్రామాలలో జై బాప్ప జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమంలోబాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికై 100సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసినపోరాటాలను ప్రజలకు వివరిస్తూ, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి రెండు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. కులగణననిర్వహించి బీసీలకు 42 శాతం కేటాయించి అసెంబ్లీలో పాస్ చేయించడం గొప్ప విషయమన్నారు. ఎస్సీల వర్గీకరణ సాహసోపేతమైననిర్ణయమన్నారు. చ్చారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42%రిజర్వేషన్ పెంచడం కోసం అసెంబ్లీ లో తీర్మానించడం,వర్గీకరణ తీర్మానం కూడా ఆమోదించడం చాలా గొప్ప నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు'షేక్ ఫిరోజ్పషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ చేర్మెన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మెన్ప్రభాకర్, డైరెక్టర్లు నాగరాజు, భూషణం. అజీమ్, మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాంచంద్రంగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే రుక్మిణి, నాలుక సత్యం, కర్రోళ్ల.భాస్కర్, గ్రామ అధ్యక్షులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# జగ్గీవన్రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**కోనరావుపేట: ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):**మండలం లోని కనగర్తి గ్రామంలోమాదిగ నంక్షేమ నంఘంఆద్వర్యంలో అంటరానితనాన్నినిర్మూలించిన జగ్జీవన్మ విగ్రహ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, ఉపసర్పంచ్ వంగపెల్లి దేవరాజ్.. నాయకులు కాసర్ల మల్లారెడ్డి, రావులపెల్లి మహిపాల్రెడ్డి, రాంరెడ్డి,స్వామిదాస్, అంజి, గంగారాం. మాజీ ఎంపీటీసీ లింగంపెల్లి లక్ష్మి, బెంద్రం శ్రీనివాస్ బట్టు రామచంద్రం,రాజయ్య,నర్సయ్య,బాలయ్యతదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాద వృత్తి సమాజంలో మహోన్నతమైనది

## రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య



**సుల్తానాబాద్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** సమాజంలో ఉత్పన్నమయ్యే అన్నిసమస్యలకు ెరిష్కారాన్ని చూపించే న్యాయవాద వృత్తి ఎంతో మహిన్నతమైనదని హైకోర్టుఓటూజీ న్యాయమూర్తి,రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య అన్నారు. శనివారంబార్అసోసియేషన్ కార్యాలయం ను సందర్శించిన ఆయన న్యాయవాదులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను సమాజంలో అమలు పరచని సందర్భంలో వాటిని సవ్యమైన మార్గంలో నడిపేందుకు న్యాయవాదులు కంకణ బద్దులై నిస్వార్ధంగా సేవ చేయాలని అన్నారు. మానవ హక్కులకు ఉల్లంఘన జరిగితే వాటి రక్షణకు న్యాయవాదులు ముందుండాలని తద్వారా వ్యక్తిగత స్వేచ్ఛను వ్యాపింప జేయాలని సూచించారు. పలు చట్టాలు, రాజ్యంగ హక్కులపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేశ్ జస్టిస్ చంద్రయ్య కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు జస్టిస్ చంద్రయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివ కృష్ణ, గుడ్ల వెంకటేష్, బొబ్బిలి శ్యాం, మల్యాల కరుణాకర్, లెక్కల గంగాధర్, తిరుపతి, సారయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఎమ్మెల్యే సత్యం

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హర్షం

**చొప్పదండి, ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి):**
పీపుల్స్ పల్స్ నిర్వహించిన సర్వేలో దళిత ఎమ్మెల్యేల పనితీరులో రాష్ట్రంలోనే 2వ స్థానంలో నిలవడం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వ్యక్తిగతంగా ఆయనకి కోలుకోలేని ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో కుటుంబం కన్నా నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్దే మొదటి ప్రాధాన్యత అంశంగా భావించి నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారన్నారు. తన దుఃఖాన్ని గుండెల్లోనే దిగమింగుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో జెట్ స్పీడ్ తో తీసుకెళ్తూ, ఎందరో అభాగ్యుల కంటనీరు తుడుచుకుంటూ ఇంటి పెద్ద కొడుకులా ఓదార్పు అందిస్తున్న మనసున్న నాయకుడన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి నాయకత్వంలో పనిచేయడం పట్ల చాలా సంతోషంగా ఉందని రాబోవు రోజుల్లో వారి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంటుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.



# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం..

## సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ మాత్రమే..


### జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం



**ముత్తారం ఏప్రిల్, 05 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు.ఈరోజు ముత్తారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,%ంఎ% సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ మాత్రమే అన్నారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని అని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు, మహిళా మణులు, యువజన కాంగ్రెస్, మైనార్టీ సెల్,కిసాన్ సెల్,బీసీ సెల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అంబరాన్ని అంటిన జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విస్మయం - 2025 వార్షికోత్సవ వేడుకలు





**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 5,ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ వారి విస్మయం - 2025 పేరుతో వార్షికోత్సవ వేడుకలు స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ శ్రీమతి మంజుల రమాదేవి మరియు పాఠశాల డైరెక్టర్లు బియ్యల హరి చరణ్ రావు , జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్ రావు ముందుగా బాబు జగ్జీవన్ రావు జయంతి నీ పురస్కరించుకొని వారి పటానికి పూల మాల వేసి ,జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని తో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ " నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాలపై అవగాహన ఉండాలని తెలిపారు. విద్యార్థి దశ లోనే కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు .యువత వివిధ బాధ్యతాయుతమైన పనులు చేపట్టి అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు . ప్రతి విద్యార్థి తాను అనుకున్న ఆశయాలు సాధించి ఆదర్శంగా ఉండాలని సెల్ఫోన్లకు , ఇతర వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని అని అన్నారు . ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన టెక్నాలజీ పరంగా విషయాలను తెలుసుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాలు, చాలా అవసరమని మరియు ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల నృత్యాలు నాటికలు ప్రేక్షకులను అల్లరించాయి. ఛత్రపతి శివాజీ నాటిక ప్రత్యేకంగా ఆకట్టుకున్నది .ఇతిహాసాల గురించి తెలిపే వేంకటేశ్వర కళ్యాణం , నవ శక్తీ అమ్మ వార్లు, దేశభక్తిని కలిగించే విధంగా ఆర్మీ సాంగ్, పల్లె వాతావరణన్ని, ప్రకృతిని రైతుల గొప్పతనన్ని తెలిపే సాంగ్ ఎడ్యుకేషన్ ఆఫ్ గర్ల్స్ మరియు తండ్రి కొడుకుల అనుబంధం పైన చేసిన నృత్యాలు చూపరులను ఆలోచింప చేశాయి. తల్లి తండ్రులు వారి పిల్లల తో (ఫ్యామిలీ డాన్స్) చేసుక నృత్యం ప్రేక్షకులను కనువిందు చేసింది. మహిళల కష్టాలు వారి అభ్యున్నతి గురించి చేసిన నాటిక చూపరులను కంటతడి పెట్టించింది . ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, , మంజుల రమాదేవి ,మౌనిక రావు, రజిత , అజిత , సుమన్ రావు , ఉపాధ్యాయ బృందం ,తల్లి తండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కష్టాల్లోనూ తోడున్న స్నేహితులు..

**రాయికల్ రూరల్, ఏప్రిల్5 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**
జగిత్యాల జిల్లా లోని రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన 2002-2003 సంవత్సరానికి చెందిన పదవ తరగతి చదువుకున్న స్నేహితులు అదే గ్రామానికి చెందిన తమ తోటి చదువుకున్న స్నేహితుడైన రామస్వామీ తల్లి అనారోగ్యం వల్ల మరణించడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసికొని స్నేహితులు సోమ రమేష్ రెడ్డి, తీగల జగదీశ్వర్ రెడ్డి, ఎల్లాల చంద్రశేఖర్ రెడ్డి, కటకం రంజిత్ కుమార్ లు కలిసి తోటి స్నేహితుల వద్ద విరాళాలు జమచేసి 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి స్నేహా భావాన్ని చాటుకున్నారు ముందు ముందు కూడా ఏమైనా ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఆదుకుంటామన్న స్నేహితునికి భరోసాని ఇచ్చారు.వీరు మాట్లాడుతూ స్నేహితులనేవారు ఆటల్లో పాటల్లో సంతోషకరమైన విషయాలలోనే కాకుండా కష్టకాలంలో



వున్నప్పుడు కష్టలనుండి ఆ పరిస్థితి నుండి వారిని బయటకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు.

# భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..



**ముత్తారం ఏప్రిల్ ,05 (ప్రజా జ్యోతి):**
మండలంలో స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ, సంస్కరణ కర్త. భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో యువకులు ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు జయంతి సందర్భంగ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించి వారినీ స్మరిస్తూ వారు మాట్లాడారు స్వతంత్ర సమరయోధులకు సంస్కరణ కర్తగా నిలిచి, అనగారిన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడు అతనికి జరుపుకునే 'సమానత్వ దినోత్సవం' సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# జగ్జీవన్ రాం పరిపాలనదక్షుడు కమిషనర్ నాగరాజు



**చొప్పదండి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)::**
భారత మాజీ ఉప ప్రధానిబాబు జగ్జీవన్ రామ్ గొప్ప పరిపాలనదక్షుడని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, స్వాతంత్ర సమరయోధుడిగా అఖండ భారతదేశానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, జూనియర్ సహాయకులు కె .శ్రీధర్ రెడ్డి, ఆర్.సుధాకర్, ఎ.అంజయ్య, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణానికి తరలిరండి

**కోనరావుపేట, ఏప్రిల్5 (ప్రజాజ్యోతి):**
మండలం లోని మల్కపేట గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో జరిగే స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా అర్చకుల వేదమంత్రోత్సవాలతో ఎంతో కన్నుల పండుగ నిర్వహించబడునని కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఒక ప్రకటనలో తెలిపారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు

**జగిత్యాల, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం గారికి భారతరత్న ఇవ్వాలి అని కోరుకుంటూ వారి 118 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడుతూనేటి యువత జగ్జీవన్ రామ్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది డా.బాబు జగ్జీవన్ రామ్ షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు జగ్జీవన్ రామ్ గారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసి దళిత ఐకాన్ హోదాకు ఎదిగారని,1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారనీ,కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా,ఆహార, వ్యవసాయం,రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారనీ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ తెలిపారు.నవభారత నిర్మాణానికి నాంది పలికిన అగ్రశ్రేణి జాతీయ నాయకుల్లో ముఖ్యులు డా. బాబు జగ్జీవన్ రాం చిన్నతనంలోనే స్వతంత్ర ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన నాయకుడు, కులవివక్షపై నిరంతరం పోరాటం చేసిన ధైర్యశాలి, అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగ కలల స్వప్నాన్ని నిజం చేసిన



ఆరాధ్యుడు,రాజకీయ, సామాజిక చరిత్రలో ఎన్నో అధ్యయనాలు నెలకొల్పిన మహానీయుడి చరిత్ర ముందు తరాలకు అందించడమే మనం ఆ మహానీయుడికి ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా బిసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బొమ్మిడి నరేష్ కుమార్, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**చొప్పదండి, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి లో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ మండల అధ్యక్షుడు కడారి గంగరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ అహర్నిశలు కృషి



చేశారన్నారు.పేరొందిన స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చారు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు. 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు. సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించారు. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. మరీ ముఖ్యంగా 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారు. ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయాలన్నారు.భారత అత్యవసర స్థితి సమయంలో (1975-77) ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ, 1977 లో కాంగ్రెస్‌ని విడిచిపెట్టి, జనతా పార్టీ కూటమిలో చేరారు.తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు భారత ఉప ప్రధానమంత్రిగా (1977-79) పనిచేశారు. అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్‌లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యులు.వరసగా 30 సంవత్సరాల పాటు కేంద్ర శాసనసభ సభ్యుడు,భారత దేశంలో సుదీర్ఘ కాలం క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డ్ అతనిసొంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘంమండలఅధ్యక్షుడుగంగరాజు,ప్రధానకార్యదర్శిఅరవింద్, ఉద్యోగులుఅంజయ్య,దినకర్,రత్నం,తిరుపతి,శేఖర్,రాములు,హ న్మంతు,ఈశ్వర్,అనిల్,రిటైర్డుఎంఈఓరాజామల్లయ్య,రాజాలింగ ం,మాజీకౌన్సిలర్‌మహేష్,దండేకృష్ణ,మాజీఎంపీటీసీరత్నం,కనక య్య,డేవిడ్,అనిల్,రాజయ్య,అంజయ్య,,నర్సింగరావు,శ్రీనివాస్,ల చ్చయ్య,చంద్రయ్య,హరీష్,అశోక్,సురేందర్,లక్ష్మణ్, యుగేందర్,శ్రవణ్,నరేష్ రావన్,శ్రీనాథ్,రామారావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిజెలు,డ్రోన్ల వినియోగం పై నిషేదం

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు**

**ఈ నెల 30 వరకు నిషేదాజ్ఞలు కొనసాగింపు**

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 05,ప్రజాజ్యోతి:**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో అమల్లో ఉన్న డిజెలు,డ్రోన్ల వినియోగం,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 30 వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ సాధారణ పౌరులు,ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు,చిన్నపిల్లలు,వృద్ధులు,రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ అసౌకర్యం తో కూడిన డిజె ధ్వని వినియోగంపై నిషేదాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు.ఎవరైనా డ్రోన్లను వినియోగిస్తే బిఎస్ సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు,సమావేశాలు,ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదని రోడ్లు,ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదని.జన సంచారం అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు,పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కోదండ రామాలయానికి 7 క్వింటాళ్ల బియ్యం,ఇతర సామాగ్రి బహుకరణ



**గోదావరిఖని , ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**
సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలకు కిరాణా మర్చంట్ అసోసియేషన్,రైస్‌మిల్ అసోసియేషన్ చేయుతనందించాయి.గోదావరిఖని కోదండ రామాలయంలో ఆదివారం జరగనున్న కళ్యాణ మహోత్సవ వేడుకలకు పులిహోర ప్రసాదం,సిబ్బంది భోజనాల నిమిత్తం 7 క్వింటాళ్ల బియ్యం,సరిపడా చింతపండు,పప్పు,నూనె,మసాలాలు,ఇతర సామాగ్రి ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి.శనివారం సాయంత్రం కోదండ రామాలయంలో జరిగిన కార్యక్రమంలో కిరాణా మర్చంట్ అసోసియేషన్,రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులు దేవాదాయ శాఖ ఈవో ముద్దసాని శంకర్ కు అందజేశారు.11 సంవత్సరాల నుండి కిరాణా మర్చంట్ అసోసియేషన్,రైస్ మిల్ అసోసియేషన్ కళ్యాణ మహోత్సవ వేడుకలకు సహకస్తున్న కిరాణ మర్చంట్ అసోసియేషన్,రైస్ మిల్‌అసోసియేషన్ ప్రతినిధులను ఈ ఓ అభినందించారు.ఈ కార్యక్రమంలో కిరాణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు చొక్కారపు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి చిట్టి మల్ల కిషోర్,కోశాధికారి రేణుకుంట్ల చందర్,నలుమాచు సత్యనారాయణ,ముఖ్య ఉపాధ్యక్షులు అప్పాల విలాస్,రావి కంటి తిరుపతి,నగునూరి సత్యప్రసాద్,కొత్త నాగమల్లయ్య పాల్గొన్నారు.

# రైతులు పురుగుమందుల వాడకంపై అవగాహన మరియు ర్యాలీ.



**సైదాపూర్ ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):**
సైదాపూర్ మండలం లోని ఎల్లంపల్లి మరియు దుద్దెనపల్లి గ్రామల్లో గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు మరియు ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు పంట పరిశీలన చేస్తూ ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటితేనే పురుగుమందులు పిచికారి చేయాలని,అలాగే పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పి. పి. ఈ )ధరించాలని, అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్,శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని,అలాగే ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో మరియు ఇతర మందులు వాడరారని, అలాగే పర్యావరణానికి హాని కలిగించే పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని,పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, మార్కెట్లో రిజిస్టర్ చేయబడిన పురుగుమందులను మరియు కాంబినేషన్ రూపంలో ఉన్న పెస్టిసైడ్స్ వాడాలని, రైతులు %×ూా%-138 ప్రకారం బాల కార్మికులతో ఎలాంటి పనులు చేయించరాదు.ి18 సంవత్సరాలు నిండిన వారే ప్రమాదకరమైన పనులు చేయాలని, రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పత్తిని చెత్త చేదారం లేకుండా కాటన్ సంచుల్లో ప్రత్తి ఏరుకోవాలని, కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలపడం జరిగింది. పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు రామారావు, దమయంతి, రమేష్,సాయికిరణ్,తిరుపతి, జితేందర్ రెడ్డి, , సోనీ, మమత, గ్రామ రైతులు ఫాల్గొనడం జరిగింది.

## ఘనంగా నిర్వహించిన జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 5, ప్రజా జ్యోతి :**
పట్టణ మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ సూచనల మేరకు మున్సిపల్ కార్యాలయంలో కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాల నేత మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్ పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి పురస్కరించుకొని, శనివారం జగ్జీవన్ రామ్ చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, డి ఈ నాగేశ్వరరావు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హరితాహారం ఇంచార్జ్ విజయ్, సిస్టం మేనేజర్ శ్రీకాంత్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, వార్డ్ ఆఫీసర్స్ నిఖిల్, రచన, రమ్య, ఇంచార్జి సానిటరీ జవాన్ లు ముజీబ్, నిజాం, మున్సిపల్ సిబ్బంది నవీన్,రాజశేఖర్, జల పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

**గ్రామ శాఖ అధ్యక్షుడు గోనెల స్వామి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరే సురేష్**

- వాడ వాడలా ఉత్సాహంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర
- గాంధీ,అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం
- బీజేపి మత రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారు



**ప్రజా జ్యోతి ఏప్రిల్ 5 సైదాపూర్ :**దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలకు పాల్పడుతూ,రాజ్యాంగాన్ని ఉల్లంగిస్తుందని గోనెలా స్వామి అన్నారు నియోజకవర్గ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం .బుధవారం రోజున సైదాపూర్ మండలం అమ్మన గుర్తి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ పరిధిలోని ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను గ్రామంలోని వాడ వాడకు నిర్వహించారు.రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ్ భారత్ జోడో పాదయాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా దేశమంతటా పాదయాత్ర చేపట్టారనీ,తద్వారా బీజేపి రాజ్యాంగ విరుద్ధ పనులకు అడ్డుకట్ట వేయగలిగామని అన్నారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను విమర్శిస్తూ అవమాణపరిచారని,మతాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు.తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.స్వాతంత్రం కొట్లడిన గాంధీజీనీ,రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగ విలువలను కాపాడతమని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాదెండ్ల రాజకుమార్ కిష్టయ్య గుండారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పూదరి ప్రభాకర్ పల్లెని రవీందర్ రావు వీరమల్ల తిరుపతిరెడ్డి మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు దేశ ప్రజలకు చేసిన సేవలు వెలకట్టలేనివి

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 5:**బాబు జగ్జీవన్ రావు దేశ ప్రజలకు చేసిన సేవలు వెలకట్టలేనివని ఆ మహాత్ముడి అడుగుజాడలో నడవాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహం సమీపంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన జీసస్ ప్రజలకు చేసిన సేవలను పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ లంక సదయ్య మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి



సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి ఎంపీడీవో పూర్ణచందర్ మాజీ వైస్ ఎంపీపీ జూ కంటి శిరీష వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కల్యాణానికి... (మొదటిపేజీ తరువాయి)

పాలకమండలి గత ఆరు సంవత్సరాలుగా లేకపోవడంతో కేవలం ఆలయ అధికారులు మాత్రమే కళ్యాణ తంతును నిర్వహించారు ఈసారి సీతారాముల కల్యాణానికి పాలకమండలి కొలువు తీరడం విశేషం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి రెండు రాష్ట్రాల నుండి సుమారు లక్షకు పైన భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది..

**ఎట్టకేలకు కొలువుదీరిన ఆలయ పాలక మండలి :**
ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు గత 6 సంవత్సరాలుగా ఆలయ కమిటీ పాలకమండలి లేకుండానే అధికారులే బ్రహ్మోత్సవాలు నిర్వహించారు.. శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం ఒక రోజు ముందే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ చొరవతో ఇల్లందకుంట దేవస్థాన కమిటీని శుక్రవారం రాత్రి ప్రకటించారు.. ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇంగిలే రామారావుని చైర్మన్ గా మరొక 13 మందిని ఆలయ ధర్మకర్తలుగా నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది.. కురిమిండ్ల చిరంజీవి, కిషన్ రెడ్డి, రవి కిరణ్, పరమేశ్వర్, బొమ్మ లావణ్య, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మర్రి రామ్ రెడ్డి, నాగరాజు, మల్లేశం, మధుకర్ రెడ్డి తిరుపతి రెడ్డి, కరింగుల రాజేందర్ లను నియమించారు.

**రైస్,కాటన్ మిల్లర్స్ ఆధ్వర్యంలో**
**ఉచిత మహా అన్నదాన ప్రసాద వితరణ**
జమ్మికుంట పట్టణంలోని రైస్ మిల్లర్స్, కాటన్ మిల్లర్స్ యాజమాన్య అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తులకు సుమారు 25వేల మందికి సరిపడా మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు వీటితోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ట్యాంకర్ మజ్జిగ భక్తులకు వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి ఉచితంగా అందిస్తున్నారు.. నాగార్జున పాల డైరీ ముల్కనూర్ పాల డైరీ నుండి కూడా ఒక్కొక్క ట్యాంకర్ చొప్పున భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారు..



## శ్రీరామనవమి సీతా రాముల కళ్యాణం

జగిత్యాల



రాముడు – “ సీతా రాముల
కళ్యాణం” అవినీతి రావణుండను
అసురుడూ లోక కంటక
దుర్మార్గుడు!
సకల యజ్ఞ విధ్వంసకుడూ! స్త్రీల
మాన ప్రాణాల చోరుడు!
సాత్విక ఋషి పుంగవుల
సంహారుడూ!
సకల చరాచర
వినాశకుడూ!ఆరావణ బాధలు
భరించలేకనూ! ఋషి,ముని,సుర
గణాలునూ!విష్ణుమూర్తి
దగ్గరకేతించిరీ!విన్నవించిరి ఆ రాక్షసుని దు ర్నీతినీ!
అప్పుడు విష్ణువు చెప్పే వివేకపు మాటలన్!సకల దేవతలు సంతృప్తి
బోందగాన్!“నేను సూర్య వంశపు రాజగు దశథునకున్-జన్మింతున్
కొమరునిగా త్వరన్!నాలుగు అంశములతో రావణ సంహారార్థమై
జనింతున్! మీరందరు వానరులై వెలగొందురనెన్!సకల సంపదలు కల
దశరథుడున్, పుత్ర సంతతి లేక చింతించుచుండెన్! కులగురువగు
విశిష్ఠుని ఆజ్ఞతో!పుత్ర కామేష్టి చేసె నిష్ఠతో!సంతసపడిన అగ్ని దేవుడున్!
తెచ్చి ఇచ్చె  పాయసం బంగారు పాత్రతోన్!ఆ పాయస ప్రభావమ్ముతోన్!
గర్భవతులైరి దాశరథ పత్నులన్!ముదముబోందెన్ దశరథుడూ! ఇక్ష్వాకు
వంశ కులదీపకుడూ!ధరణినయోధ్య పురాధీశుడూ!దశరథుడు రాజు
ధర్మాత్ముడు! ఆ రాజునకు కలిగిరి పుత్రులు నలుగురున్ !రామ లక్ష్మణ
భరత శతృఘ్నులున్!ధర్మం రామాకృతిన్ దాల్చెనూ,ధరణిన ధర్మం
ప్రతిష్టింప ఏతెంచెనూ!జాతక కర్మాది సంస్కారముల్ జరిపించెనూ!
సకల శాస్త్రాది విద్యల నేర్పించెనూ!ధర్మ రక్షణకై విశ్వామిత్రుడేతెంచెనూ,
దశరథ పుత్రులకై అర్థించెనూ!తొలుత తండ్రి అయిన దశరథుడు
దు:ఖించెనూ.వశిష్ఠుని మాటలతో కాననలకు కొడుకులన్ పంపెనూ!
ఆ విశ్వామిత్రుడు బల-అతిబల విద్యలనిచ్చెనూ!సకల అస్త్ర శస్త్రాల
ప్రయోగ ఉపసంహారములన్ నేర్పెనూ! తాటకాది ఘోర రాక్షసులన్
సంహరించెనూ

**!విశ్వామిత్ర యాగాన్ని రక్షించెనూ!**
**అలసటనే లేని ఆ రామ లక్ష్మణులునూ!**
**రాక్షస సంహారం కావించినందుకూ.**
**పుష్ప వర్షం కురిపించిరి దేవతల్!**
**విశ్వామిత్రునితో వెళుచు సోదరుల్.**
**రాతిగ పడిఉన్న అహల్యనూ,**
**నాతిగ మార్చి శాపవిముక్తి గావించిరీ!**
**ఆ ఋషి బయలుదేరే మిథిలానగరానికై,**
**రామలక్ష్మణుల తోడుగాన్!**
**సీతా స్వయంవర మంటపానికై మూర్తీ భవించిన సూర్య తేజులై!**
**శివ ధనువైత్తలేక వివిధ రాజులూ,**
**దిగాలున మొఖం వాల్చిరి సిగ్గుతోన్!**
**అంత రాముడా ధనుస్సును అవలీలగా పైకెత్తెనూ!**
**ధనుష్టంకా రావమ్ముతో ,**
**సభా భవనాన్ని కంపింపజేసెనూ!**
**దేవతలకున్, బ్రాహ్మణులకున్ నమస్కారం చేసే రాముడూ!**
**నారిపట్టుకొనిలాగగా పెళపెళ మని చాపము విరిగెను!**
**కళ్యాణ మాలతోన్ సీతయూ!**
**కమనీయ రామ కంఠ మలంకరించెనూ!**
**జనకుడు దశరథున్ని మిథిలకాహ్వానించి సాదరముగా సత్కారించెనూ!**
**తన పుత్రిక అయిన జానకిని రామునకిచ్చి వైభవంగా కళ్యాణం**
**జరిపించెనూ!దేవతలు దుందుభులు మ్రోగించిరీ!**
**సుమ వర్షం కురిపించిరి సురుల్!**
**ఆ రాముడే విష్ణువని తలచి.**
**సీత మాతనే లక్ష్మి గా కొలిచిరి!**
**అయోధ్యా రామున్ని అభిషేకించిరీ.**
**ఆనందంతో పట్టాభిషిక్తున్ని గావించిరి.**
**అయోధ్యా ప్రజలందరూ ఆనందపరవశులైరి!**
**హద్దులే లేని ప్రేమానుభూతులన్ పొందిరి!!**

**డాక్టర్.గుండి శ్రీనివాస్ శర్మ.**
MA.mphil.phd.(sanskrit)
**9848986730**

# నేడే శ్రీరామ నవమి

### పల ఆలయాలు శ్రీరామ నవమికి ముస్తాబు

**జగిత్యాలబ్యూరో,ఏప్రిల్5,ప్రజాజ్యోతి:** రామ అంటే రెండే అక్షరాలు కాదుఅదో మహా శక్తి మంత్రం ధర్మానికి ప్రతి రూపం అయిన దేవా దేవుడు శ్రీరామచంద్రుడు ఈ సంవస్త్రం06-04-2025 చైత్ర మాసం శుక్ల పక్షం నవమి ఆదివారం రోజున శ్రీరామ నవమిని జరుపుతున్నారు శ్రీ మహా విష్ణువు త్రేత యుగంలో ధర్మ స్థాపన కోసం శ్రీ రాముడిగా అవతరించిన దినమే చైత్ర శుక్ల పక్ష నవమి శ్రీరామ నవమి ఈ రోజున ప్రదానంగా మూడు కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు 1,శ్రీరామ జననం 2 శ్రీ సీతారాముల కల్యాణం 3, శ్రీరామ పట్టాభిషేకం.



**శ్రీ రామ నవమి ఉత్సవాలు విశిష్టత**

దశావతారాల్లో ఏడవ అవతారంగా, రావణ సంహరనార్థమై, శ్రీరాముడు వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12గంటలకు జన్మించారు. ప్రతి సంవత్సరం ఈ రోజునే శ్రీరామనవమిని పండగలా ప్రజలు వేడుకగా జరుపుకుంటారు.శ్రీరాముని జన్మదినమైన చైత్రశుద్ధ నవమి నాడు “శ్రీ రామ నవమి”గా పూజలు జరుపుకుంటుంటారు అదేవిధంగా దేశంలోని ప్రజలు శ్రీరామ నవమికి దేశవ్యాప్తంగా రామునికి పూజలు జరుగుటుతుంటాయి. ఈ శ్రీరామనవమి రోజున వీధులలో పెద్ద పెద్ద తాటాకు పందిళ్ళు వేసి, సీతారామ కళ్యాణం చేస్తారు. శ్రీ రాముడికి అరటి పండ్లంటే ప్రీతికరం. కొలిచేటపుడు అరటిపండ్లతో నివేదన తప్పనిసరి చేస్తుంటారు అలాగే భక్తులు తమ తమ ఇళ్ళల్లో కూడా యధాశక్తిగా రాముని పూజించి వడపప్పు, పానకం, నైవేద్యం చేసి అందరికీ పంచుతుంటారు. అలానే ఈ ఉత్సవాల్లో భాగంగా అన్నదానం నిర్వహిస్తుంటారు. గ్రామాల్లో పేద, ధనిక బేధాలు లేకుండా రాములోరి ప్రసాదంగా స్వీకరించటం పరిపాటి. శ్రీరామ నవమి రోజున సీతారామ కళ్యాణం చేయిస్తే.. సకల శుభాలు చేకూరుతాయి. అష్టైశ్వర్యాలు చేకూరుతాయి అని భక్తుల ప్రగాఢ విశ్వాసంఅయోధ్య రాజైన దశరథుడు, రాణి కౌసల్యలు జరిపిన “పుత్ర కామేష్టి యాగ” ఫలితంగా కలిగిన సంతానంమే శ్రీరామచంద్రుడు. దశావతారాల్లో శ్రీరామావతారం ఒకటి. శ్రీరాముని జనన సమయంలో అప్పటికే రాక్షసుడైన రావణుడు భగవరాధకులను, మునులను, దేవతలను ముప్పతిప్పలు పెడుతూ లోకాలని అల్లకల్లోలం చేస్తున్నాడు అని రావణ సంహారం చేసి ధర్మాన్ని రక్షించాడు. మానవుడు ఎలా ఉండాలి, బంధాలను ఎలా గౌరవించాలి, కాపాడుకోవాలి అని ఆచరించి చూపించాడు శ్రీరామచంద్రుడు. మనం శ్రీరామ నవమి పండగను భద్రాచలంలో ఏ రోజైతే చేస్తారో అదే రోజు అందరు అన్ని ప్రాంతాల వారు జరుపుకుంటారు అదే ఆనవాయితీగా వస్తుంది.ప్రతి సంవస్త్రం శ్రీ రామనవమి రోజున ఉదయత్ పూర్వమే నిద్రలేచి, తలంటు స్నానం చేసి పసుపు రంగు దుస్తులు ధరించి పూజలు చేస్తుంటారు అలాగే పూజామందిరము, ఇల్లు మొత్తం శుభ్రం చేసికొని. పూజామందిరము, గడపకు పసుపు, కుంకుమ ఇంటి ముందు రంగవల్లికలతో అలంకరించుకోవాలి. పూజకు ఉపయోగించే పటములకు గంధము, కుంకుమ పెట్టి సిద్ధంగా ఉంచాలి.ఈరోజునశ్రీ సీతారామలక్ష్మణ, భరత, శతృఘ్నులతో కూడిన పటము లేదా శ్రీరాముని ప్రతిమను గానీ పూజకు ఉపయోగించవచ్చు. పూజకు సన్నజాజి, తామర పువ్వులు, నైవేద్యానికి పానకం, వడపప్పు, కమలాకాయలు సిద్ధం చేసుకోవాలి.అలాగే పూజకు ముందు శ్రీరామ అష్టోత్తరము, శ్రీరామరక్షా స్తోత్రము, శ్రీరామాష్టకము, శ్రీరామ సహస్రము, శ్రీమద్రామాయణం వంటి స్తోత్రాలతో శ్రీరాముడిని స్తుతించాలి. ఇంకా శ్రీరామ పట్టాభిషేకము అనే అధ్యాయమును పారాయణము చేయడం ద్వారా శుభఫలితాలు చేకూరుతాయి.ఈరోజునశ్రీరామ దేవాలయం దర్శించుకోవడం మంచిది. అలాగే దేవాలయాల్లో పంచామృతముతో అభిషేకం, శ్రీరామ ధ్యానశ్లోకములు, శ్రీరామ అష్టోత్తర పూజ, సీతారామకళ్యాణము వంటి పూజాకార్యక్రమాలను జరిపిస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికావడంతో పాటు సకలసంపదలు చేకూరుతాయి.అని నమ్మకం అలాగే శ్రీరామనవమి రోజున శ్రీరామదేవుని కథ వ్రతమును ఆచరించడం మంచిది.నవమి రోజున మధ్యాహ్నం 12 గంటలకు పూజ చేయాలి. పూజకు కంచు దీపము, రెండు దీపారాధనలు, ఐదు వత్తులు ఉపయోగించాలి. పూజ చేసేటప్పుడు తులసి మాలను ధరించడం చేయాలి. పూజ పూర్తయిన తర్వాత అన్నదానం, శ్రీ రామరక్షా స్తోత్రము, శ్రీరామ నిత్యపూజ వంటి పుస్తకాలను తాంబూలముతో కలిపి ముత్తైదువులకు ఇవ్వడం ద్వారా శుభఫలితాలు ఉంటాయి.శ్రీ రామనవమి రోజున పానకం-వడపప్పు ప్రాముఖ్యత ఉంటుంది. నవమి రోజున పానకం-వడపప్పు తయారు చేసి మహా ప్రసాదంగా స్వీకరిస్తారు. దీని వెనుక ప్రాకృతిక పరమార్థమూ లేకపోలేదు. ఇది వేసవికాలం. కాబట్టి, వీటిని ప్రసాదరూపంలో సేవించడం వల్ల మనుషుల ఆరోగ్యం, ఆయుష్షు అభివృద్ధి కలుగుతాయని ఆయుర్వేద పండితుల అభిప్రాయం.మన ప్రసాదాలన్నీ సమయానుకూలంగా, ఆరోగ్యాన్ని బట్టి నిర్ణయించినవే. వడపప్పు - పానకం కూడా అంతే. శరదృతువు, వసంత రుతువులు యముడి కోరల్లాంటివని దేవీభాగవతం చెబుతోంది. ఈ రుతువులో వచ్చే గొంతు వ్యాధులకు పానకంలో ఉపయోగించే మిరియాలు, ఏలకులు ఉపశమనాన్ని ప్రసాదిస్తాయని, ఔషధంలా పనిచేస్తాయని లౌకికంగా చెబుతారు.పానకం విష్ణువుకి ప్రీతిపాత్రమైంది.పెసరపప్పు శరీరంలోని ఉష్ణాన్ని తగ్గించి, చలవ చేస్తుంది. జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. దేహకాంతికి, జ్ఞానానికి ప్రతీక. పెసరపప్పును ‘వడ’పప్పు అంటారు. అంటే మండుతున్న ఎండల్లో ‘వడ’ కొట్టకుండా వేడి నుంచి కాపాడుతుందని అర్థం. పెసరపప్పు బుధగ్రహానికి ప్రీతిపాత్రమైనది. పూర్వీకులకు పెసరపప్పు ఎంతో ప్రశస్తమైనది.ఇక పానకం ఎలా చేయాలో చూద్దాం..-బెల్లం - 3 కప్పులు-మిరియాల పొడి - 3 టీ స్పూన్లు-ఉప్పు : చిటికెడు,---శొంఠిపొడి : టీ స్పూన్‌నిమ్మరసం : మూడు టీ స్పూన్లు,ఃయాలకుల పొడి : టీ స్పూన్ఃనీరు : 9 కప్పులు ముందు బెల్లాన్ని మెత్తగా కొట్టుకుని.. నీళ్ళలో కలుపుకోవాలి. బెల్లం మొత్తం కరిగాక.. పలుచని క్లాత్‌లో వడకట్టాలి. ఇందులో మిరియాలపొడి, శొంఠి పొడి, ఉప్పు, యాలకల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. అంతే పానకం సిద్ధమైనట్లే.అలాగే వడపప్పు కూడా చేయాలి.

పెసరపప్పు - కప్పు,ఃకీరా - ఒక ముక్క,
పచ్చిమిర్చి - 1 (తరగాలి),ఃకొత్తిమీర తరుగు- టీ స్పూన్,
కొబ్బరి తురుము -టేబుల్ స్పూన్,ఃఉప్పు - తగినంత

పెసరపప్పును నాలుగు గంటలు నీళ్లలో నానబెట్టాలి. నీటిని వడకట్టేసి, పప్పు ఒక గిన్నెలో వేయాలి. దాంట్లో కీరా తరుగు, పచ్చిమిర్చి, కొత్తిమీర, కొబ్బరి, ఉప్పు వేసి కలపితే వడపప్పు రెడీ అయినట్లే. ఈ ప్రసాదాలను స్వామివావికి నివేదన చేసి భక్తులకు వితరణ చేయాలి. ఇది శ్రీ రామ నవమి ప్రత్యేకత